# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

నెం .ఇ3/797(04)/2026-డిపిటిఓ(పల్నాడు) పల్నాడు, తేది: 24.08.2026.

## టెండరు ప్రకటన

పల్నాడు జిల్లా నందలి డిపో/యూనిట్ల లో క్రింద కనపరచిన అవుట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్టులు చేపట్టుటకు ఆసక్తి గల కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరడమైనది.

**పనివివరములు:**

| క్రమ సంఖ్య | నిర్వహించవలసిన పని | డిపో | కావలసిన పనివారి సంఖ్య | కనీస నెలవారీ పనివిలువ రూ. (7 % ప్రోఫిట్ మార్జి న్ తో కలిపి) | EMD మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| 1 | బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్వహణ | చిలకలూరిపేట | కాంట్రాక్టర్ చే కార్పొరేషన్ కు లైసెన్సు ఫీజు చెల్లింపు ప్రాతిపదికన | | 25,000/- |
| 2 | బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్వహణ | వినుకొండ | కాంట్రాక్టర్ చే కార్పొరేషన్ కు లైసెన్సు ఫీజు చెల్లింపు ప్రాతిపదికన | | 25,000/- |
| 3 | బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్వహణ | పిడుగురాళ్ళ | కాంట్రాక్టర్ చే కార్పొరేషన్ కు లైసెన్సు ఫీజు చెల్లింపు ప్రాతిపదికన | | 25,000/- |
| 4 | బస్ స్టేషన్ లో కంట్రోల్ చార్టులు , అనౌన్స్ మెంట్ , డాక్ రిసీవింగ్ & డిస్పాచ్ పనులు నిర్వహించుట | నరసరావుపేట | అన్ స్కిల్డ్-3 | 47,118/- | 29,000/- |

**టెండర్ నియమ నిబంధనలు:**

1. పని వివరములు టెండరు ఫారములో ఇవ్వబడినవి.

2. నిర్దేశించబడిన పనులకు విడివిడిగా టెండరు ఫారములు దాఖలు చేయవలెను.

3. టెండరు దరఖాస్తులు పల్నాడు జిల్లాలోని అన్ని డిపో మేనేజర్ల కార్యాలయములలో **తేది. 25.08.2026 నుండి తేది.05.09.2026** వరకు అన్నీ ఆఫీసు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పొందవచ్చు. టెండరు ఫారము ఒక్కొంటికి రూ. 750/- + 18% జి.ఎస్.టి అనగా మొత్తం రూ. 885/- లు.

4. నిర్ణయించిన ధరావత్తు సొమ్మును " **ఎకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., పల్నాడు జిల్లా, నరసరావుపేట**" వారి పేర డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి అన్ని విధములా పూర్తి చేసిన టెండరు ఫారమునకు జత పరిచి, సీలు చేసిన టెండరు ఫారాలను **తేది. 07.09.2026** మధ్యాహ్నం 2:00 గంటల లోపల జిల్లా ప్రజా రవాణా అధికారి, పల్నాడు వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన టెండరు పెట్టెలో వేయాలి. సదరు సీలు చేసిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరువడం జరుగుతుంది.

**(PTO)**

5. PF, ESI కోడ్ నంబర్లు కలిగియున్న కాంట్రాక్టర్లు తాము జమచేయబోయే PF, EDLIF, ESI మినహాయింపులు మరియు తమ లాభమును (7%) పరిగణన లోనికి తీసుకొని తాము ఏర్పాటు చేయబోయే వారికి పారితోషికమును ఒక్కొక్కరికి (Unskilled) నెలకు రూ.15,706/-(7%) తగ్గకుండా టెండరు నందు కోట్ చేయవలెను.

6. టెండరుదారుడు నెలసరి కనీస వేతనములను మరియు (7%) ప్రాఫిట్ మార్జిన్ ను పరిగణన లోనికి తీసుకొని కావలిసిన రుసుమును టెండరు ఫారము నందు కోట్ చేయవలెను. కాంట్రాక్టర్లు టెండరు నోటీసు నందు తెలియపరిచిన నెలసరి కనీస రుసుము కంటే తక్కువ కోట్ చేసిన యెడల, సదరు టెండరు తిరస్కరించబడును. కాంట్రాక్ట్ నిర్ణీత కాల వ్యవధి నందు కనీస వేతనం పెరిగిన సందర్భంలో, పెరిగిన వేతనానికి అనుగుణము గా చెల్లించవలిసిన PF, ESI, EDLIF మొత్తాలు కార్పొరేషన్ చే చెల్లింపబడును. కానీ పెరిగిన వేతనం మీద ప్రాఫిట్ మార్జిన్ పెంచబడదు.

7. (i) లేబర్ లైసెన్స్ అండర్ (R&A) ACT, 1970, (ii) PF కోడ్ మరియు (iii) ESI కోడ్ కలిగియున్న వారిని మాత్రమే టెండర్ ప్రక్రియలో పాల్గొనడానికి అనుమతించబడును.

8. అర్హులైన టెండరు దారులు తమ పారితోషకములను సమానముగా కోట్ చేసినచో, లాటరీ ద్వారా టెండర్ కమిటి నిర్ణయిస్తుంది.

9. అర్హులైన టెండరు దారులు టాయిలెట్స్ నిర్వహణకు 6 నెలల లైసెన్స్ ఫీజు మొత్తమును, ఇతర కాంట్రాక్టులకు 1 నెల పారితోషికమును సెక్యూరిటీ డిపాజిట్ గా జమచేయ వలసి ఉంటుంది.

9. అర్హులైన టెండరు దారులు కాంట్రాక్ట్ లకు నెల పారితోషకమును సెక్యూరిటీ డిపాజిట్ గా జమచేయ వలసి ఉంటుంది.

10. విజయవంతంగా టెండరు పొందిన కాంట్రాక్టర్, తన ద్వారా పనిచేయు ప్రతి వ్యక్తి పేరు మీద రూ.10 లక్షల కంటే తక్కువ కాకుండా ప్రమాద భీమా పాలసీని పొంది, అటువంటి భీమా పాలసీని కాంట్రాక్ట్ నిర్వహించడానికి ముందు DPTO ఆఫీసు నందు సమర్పించి అగ్రిమెంటు చేసుకొనవలెను.

11. కాంట్రాక్ట్ కాల పరిమితి లో పనివారల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చును.

12. టెండరు దారులతో సంప్రదింపుల ద్వారా టెండరు కమిటీ, టెండర్లను నిర్ణయిస్తుంది. టెండరు కమిటిదే తుది నిర్ణయము.

13. పూర్తి వివరములు, నియమ నిబంధనలు టెండరు ఫారములో జత చేయబడినవి.

14. ఏ కారణము తెలుపకయే టెండర్లు నిరాకరించుటకు లేదా రద్దుపరుచుటకు సంస్థ కి పూర్తి అధికారము కలదు.

జిల్లా ప్రజా రవాణా అధికారి
పల్నాడు/నరసరావుపేట

దీని నకలు ఈ క్రింది వారికి పంపడమైనది.

1. డిప్యూటీ సి.టి.ఎం.(ఓ&సి),జోన్-3, నెల్లూరు వారికి.
2. అకౌంట్స్ ఆఫీసర్, పల్నాడు వారికి.
3. పల్నాడు జిల్లా యందలి ఏ.పి.యస్.ఆర్.టీ.సి. అన్నీ డిపోలకు మరియు బస్ స్టేషన్లకు.
4. ఎ.పి.యస్.ఆర్.టి.సి. SI/ DPTO OFFICE/ NRT వారు, టెండర్ బాక్స్ సీలు వేసే సమయంలో మరియు టెండర్ బాక్స్ ఓపెన్ చేయునప్పుడు, (టెండర్ కమిటీ వారి ప్రాసెస్ పూర్తి అయ్యేంతవరకు) ఆర్. టి . సి. కానిస్టేబుల్ వారు తప్పక హాజరుకావలెను.
5. నోటీసు బోర్డు (ఆఫీస్/ట్రాఫిక్ మరియు గ్యారేజీ తగు సమాచార నిమిత్తం).
6. నరసరావుపేట లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు అనగా ఆర్.డీ.ఓ., మున్సిపల్ కమీషనర్ మరియు తహసిల్దార్ వార్లకు.